చిన్నకథ

ఆత్మార్పణ

బ్రౌన్ గొర్రెలమందను కొండ మీదికి తోలుకు వెళ్ళింది ఆ కొండమీదినుంచి చూస్తే వారాములా ఎటుణం అంతా చక్కగా కనిపిస్తుంది. తమ యిల్లు-ఆ యింటి పైకప్పు రాంచి మెలగా పైకివచ్చే పొగ-మరో ఎక్కడ నమిల్లు—కాలేజీ-ఇంకో ఎక్కడ చర్చి—అన్నీ స్పష్టంగా కనిపిస్తాయి

దూరంగా చూస్తే, మహోన్నతమైన నంగా పర్వతం హుందాతనంతో సూర్య కాంతికి మరింత మనోజ్ఞత కలిగి, హృదయాన్ని ఆనంద స్పందితం చేయగలదు. క్రిందికి చూస్తే మహాప్రవాహంతో ప్రవహించే జీలం నదీతీరం గాల రొద వీనులకు విందొనగూర్చుతూవుంది.

ఇక ఆ కొండమీద వున్న పూలమొక్కల మాట చెప్పనే అక్కరలేదు రకరకాల పూవులు, పిట్టనిర్జీవధ్య మిలమిలమెరుస్తూ ఏవో తీయని తలపులను మనస్సులో ఎగమిస్తూ వుంటాయి.

ఇదివరకే పిట్టపాటు నిండ్ల మనోహరమైన ఈ వాతావరణంలో పెరిగిన జానీ ప్రకృతినే తనలో దూరాందించుకొన్నట్లుగా వుంటుంది.

ఆ లతలు-పూలు ఆమెకు నెచ్చెలులు. ప్రకృతి ఆమెకు తొలునిది తన్నాన్నయిన్నే ఆ చిన్నారి ప్రకృతి పొందడానికి సిలయింగా చేసుకొన్నది.

క్రీనుకు వంగిన ఒక చెట్టు కొమ్మపై కూర్చుని ఊగుతూ, పాటలు పాడుకుంటోంది. దూరంగాపోతున్న గొర్రెలను హెచ్చరిస్తున్నది చెట్టుమీది ఎత్తుల కిల పాలనూనిడి తరంగాల సంగీతాన్ని-వియుద్విదినంలే నంగా పర్వత శిఖర గాంభీర్యాన్ని ఆలోకిస్తూ తన్మయత్వంలో ఆమె ఎంతసేపు అలా గడిపిందో .....చర్చి గంటలు టంగ్ టంగ్‌న వినిపించిందంతోనే ఉలిక్కి పడ్డది.

"అమ్మ కోరకోసం పుట్టకొక్కుల్ని తెమ్మన్నది. మరిచేపోయాను" అంటూ వాటి కోసం వెతుకసాగింది.

వాటిని ఏరుతున్న సమయంలోనే కాలుజారి ఏటవాలుగానున్న కొండమీదినుంచి నూరు గజాల దూరం క్రిందకు పడిపోయింది.

• • •

సాయంకాలం అవుతుంటలయింది. భానుడు అస్తమిస్తున్నాడు. ఆకాశం—రక్తారుణిమతో విచిత్రంగా కనిపిస్తున్నది. సర్వత్రాగం మనిషి మాత్రమీటిలో కానరాదంలేదు. గొర్రెలతో జానీ ఇంటికి తిరిగి రావలసిన వేళ మించిపోతున్నది.

తల్లి మెహరీకి ఏమీ తోచలేదు. భర్త అన్వర్ ఎవరో అతిథి భోజనానికి వస్తాడని చెప్పాడు. అన్నం ఉడికింది. కూరకోసం శుతుకుమ పుటకొక్కులు తీసుకురమ్మంది. అంతవరకు రాలేదు. కూర తయారుకాగానే భోజనమాడ అతిథి ఏమనుకొంటాడు?

"మెహరీ! వంట పూర్తి అయిందా?" అని అడిగాడు అన్వర్.

"కూర తరవాయి. పిల్లరాలేదు. పుట్టకొక్కులు తెమ్మన్నా" నంది.

"రా రే దూ! చీకటిపడేదాకా ఆ కొండకోవలో ఏం చేస్తుంది? ఈ కాలపు పిల్లలకు హద్దు బద్దు లేకుండా వర్తిస్తున్నారు. ఉండుకొంచెం బుద్ధి చెపుతా" నంటూ బెత్తం తీసుకొని, కొండపైపు వెళ్లాడు.

గొర్రెలు ఒకప్రక్క నిలబడి దిక్కులు చూస్తున్నవి "జానీ" అని పిలిచాడు కొండపైకివెళ్ళి—జానీ, జానీ, ఎక్కడి? అని గొంతెత్తి కేకలు వేశాడు.

"నాయనా! ఇక్కడి ఎటిపోయాను" అన్న మాటలు క్రిందినుంచి వినిపించాయి

క్రిందికి చూశాడు. ఆ మనకదీకట్లో సుమారైత్తిన చేయి కనిపించింది. మెల్లగా క్రిందకు దిగజారాడు.

"పుటగొక్కులు ఏరుతూ కాలుజారి క్రింద పడిపోయాను నాయనా! కాలు విరిగిందో ఏమో లేవలేకుండా వున్నా" నంది.

అన్వర్ కోపమంతా చల్లారింది.

"అయ్యో! కన్నతల్లి! ఎంత పాపం చేశామో" అంటూ, కుడిచేతిమీద తువ్వాలుతో ఆమె తల పీకుకు కట్టుకొని, మెల్లగా పైకి ఎగ్రబాకి-గొర్రెలతోపాటు యింటికి తిరిగి వచ్చాడు.

పిలకాలు విరిగిందని వినగానే తల్లి లబలబలాడుతూ "ఏం కర్మమే తల్లీ! ఇంక నీకు బ్రతికుండగా పెళ్ళవుతుందా?" అంటూ విలపించారాంభించింది.

"ఉసీ! ఆయన వచ్చేవేళయింది. ఊరుకో! బాగుండదు. పొరుగన్నే అనుమతికి తీసుకువెళ్ళి కట్టుకట్టిస్తాను" అన్నాడు అన్వర్.

ఇంతలో బయటనుంచి "ఛాయా! అన్వర్" అన్న పిలుపు వినిపించింది. "సలామ్ ఆలేకుం, ఖాన్ సాహెబ్, లోపలికి రండి" అంటూ అన్వర్ వెళ్ళి ఆ ఎరానును ఆహ్వానించాడు.

• • •

అన్వర్ లోపలికి వెళ్ళి-అయిదునిమిషాలలో బట్టలు-టీ కప్పులతో నిండిన ఒక "ట్రే" తీసుకువచ్చాడు.

ఉభయులు'బన్ను'లు కొంటూ "టీ"త్రాగారు.

జానీకి బెబ్బతగిలిన సంగతి అన్వర్ చెప్పగా ఇబ్రహీం సానుభూతి వెలిబుచ్చుతూ "అనుమతికి తీసుకువెళ్ళండి" అన్నాడు.

"అనుమతిలో దొరలున్నారు. ఆ దొరలంతా దేశం వదలిపోతారంటే-మనం ఏంకాను?" అన్నాడు అన్వర్.

"వాళ్లు లేకపోతే మనవని అయినాపే" అన్నాడు ఖాన్.

తరువాత సంభాషణ గొర్రెలమీదకిమళ్ళింది. అన్వర్ దగ్గిజమున్న గొర్రెలమందకి దూరి. చెయ్యడం కోసమే ఇబ్రహీం వచ్చింది కూడా.

"గొర్రెకు ఎదిహేను రూపాయలు ఇస్తాను. నూరుగొర్రెలు కావాలి" అన్నాడు ఇబ్రహీం.

ఎదిహేను రూపాయలంటే అన్వర్‌కు ఆశ్చర్యం కలిగింది. ఇన్నాళ్ళు గొర్రెకు అయిదు రూపాయలు ఇవ్వడం మహాభాగ్యం. ఎవరైనా ఒకసారి రెండుగొర్రెలు కొంటే ఎంతోగొప్ప.

నూరు గొర్రెలు ఎదిహేను రూపాయలు చొప్పున అంటే ఎదిహేనువందల రూపాయలన్నమాట.

"సరే" నన్నాడు అన్వర్.

ఇంతలో మెహరీ లోపలినుంచి భోజనం తయారయింది. ఒక్క కిలంలోనే వడ్డించనా అంది.

అన్వర్ ఇబ్రహీంవంక చూశాడు. ఇబ్రహీం చూపుల్లో ఆ మోహం కనిపించలేదు.

"వాడికి వేడుగానే వడ్డించు" అన్నాడు తానే లోపలికివెళ్లి, రెండుగుండాలు తీసాడు.

"బిస్మిల్లా" అంటూ యిరువు భోజనం ప్రారంభించారు. భోజన సమయంలో ఏమీ మాటాడుకోలేదు.

"సరే నేను ఇక పోయివస్తా" నన్నాడు ఇబ్రహీం.

అయితే గొర్రెలను తోలుకొని పోనా?

"ఉహూ! ఇప్పుడు కాదు."

"మరి ఎందు చేసావా?"

"చెప్పాడు నాకు ఇంకా ఎనిమిది తిరిగి వచ్చిరోజులో వస్తాయి. అంతవరకు వాటిని నీ గ్రామానే విరగవి నేను ఎప్పుడైనాటికి ఎవరో పిలిచి పెడితే ఆ పిల్లల్ని, ఈలోగా వాటి నుండి పుట్టిన తిరిగిచే ఉన్నిని అప్పటి పట్టు" అన్నాడు ఇబ్రహీం.

"అప్పటిదాకా ఈ వేలేకేం" అన్నాడు అన్వర్.

"అప్పుడు మాట అంటే ఒక్కడే రెండు కాళ్ళు మాటకి తిరుగులేదు ఇంగో ఎదిరూపాయలు అన్నాను" అంటూ యిచ్చేశాడు. అన్నాడు దీపిలో బలవంతంగా పెట్టి, వీడ్కోలు చూపుతూ ఇబ్రహీం.

అను న్నదానికి ఒప్పుకుగా పరిణమించిన ఈ బేరానికి దిగులుపడి, అన్వర్ లోపలకు వెళ్ళి భార్యతోను పిల్లతోను జరిగినదంతా చెప్పాడు.

"అయ్యో! ఏం బుద్ధి పుట్టింది నువ్విలా చెయ్యడానికి. సిక్కాలసిన డబ్బు-యిందీ తెచ్చుకొంటున్నావు కదా బాజీలుంచి. ముక్కుముఖం ఎరగను ఎవరానుతో దేనా చేసుకుంటే? అమ్మాయి పెళ్ళి కావలసినవల్లా యిస్తాడే మనకు బాకీవున్నా తేలున్నాను. ఏం ఎసీ" అంది మెహరీ.

"ఏకి, ఆ ఎదిరూపాయలు ఇలా ఇలు. నాకు ఎరుంది" అంది. మెహరీ దీపే మిళ్ళీ

ఇబ్రహీం యిచ్చిన నోటును అన్వర్ ఆమె చేతితో పెట్టగా, ఆమె దీపందగ్గరకు తీసుకు వెళ్ళి చూసి-"అలా! ఇదేమి రక్తం మరకలు ఈ నోటునిండా" అంది

"అరె ఏమి" అంటూ అన్వర్ ఆ నోటును తీసుకొనిచూసి "హూసల" అంటూ వీధిలో వెళ్ళి చూశాడు.

ఇబ్రహీంకనిపిస్తేగా"నరే,తిరిగిరానీ ముఖాన గిరిటు పేస్తా"నంటూ దానిని ఒక చోట ఎదిలంగా దాచాడు.

• • •

మరునాటి ఉదయం ఇరుగుపొరుగు మిత్రుల సహాయంతో అన్వర్ జానీని అనుమతికి తీసుకువెళ్లాడు.

డాక్టరులు పరీక్షచేశారు. కట్టుకట్టారు. అనుమతిలోనే ఒక నెలరోజులు వుండాలన్నారు రోజుకు ఓసారివచ్చి చూస్తూ వుండవచ్చు నన్నారు.

జానీ బెడ్‌కు ఒకప్రక్క వృద్ధనిక్కు స్త్రీ. మరొకప్రక్క ఎండిట్ (బ్రాహ్మణ) యువతి వున్నారు. ఆ యువతిమాత జానీతో సమమైన వయస్సు కలదే. శిబు స్త్రీ జానీనిలలరించింది. జానీ కాలు జారి పడ్డవిధానం చెప్పింది. ఎండిట్‌ల అమ్మాయి స్నేహలత ఆమె పేరు అంతానని పాపం అంది.

మరునాడు "నువ్వు ఏం చదువుకొన్నావు" అని అడిగింది లత జానీనిని.

"నాకు చదువు రాదు" అంది జానీ,

"అయ్యో! ఎదీ-నీ బెడ్‌కు తగిలించిన ఆ రిపోర్టు ఇలా యియ్యి" అని అందుకుని, లత ఫుడిపి-టెంపరేచర్ నార్మల్ కండిషన్ ఇంప్రూవింగ్" అన్న మాటలన్నీ చదివి అర్థం చెప్పింది.

తనదగ్గరవున్న పత్రికలలోని వార్తలు-తాను చూసిన ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసుల విశేషాలు-అన్ని రోజూ చెప్పేది.

అలాగే ఓరాను సంభాషణ వలన-మన దేశం ఇప్పుడు విభజించ బడ్డది. అటూ ఇండియా ప్రజలను వివరించింది.

"అయ్యో! ఎంత విచ్ఛిద్రం. ఇదేం రొట్టా పొట్టా-చిలకీయదరాచికి, దేమును ఏక ఖండంగా సృష్టించిన దేశాన్ని విడగొట్టడానికి ఇంగీషువాళ్ళెవ్వరు అక్కా! దేశాన్ని విడదీస్తే-మనం కూడా వేరై పోవలసిందేనా, మనం కలుసుకోలేమా. నువ్వు లేకుండా-నిన్ను చూడకుండా నేను బ్రతుకగలనా" అంది జానీ.

ఇంతలో నర్సు వచ్చి—"అక్కచెల్లెళ్ళలా వున్నారు మీ రిద్దరూ అంతపోలిక ఎలా కుదిరిందో" అంది.

జానీ, లత ఒకరినొకరు చూసి నవ్వుకున్నారు. ఆ నవ్వే వారిమధ్య స్నేహాన్ని ప్రగాఢం చేసింది.

మరికొన్ని రోజులుగడిచి పోయాయి. శిబు స్త్రీ "డిస్‌చార్జ్" చేయబడ్డది. వెళ్ళిపోయేనాడు అనుమతికి అధికారులు కేనే. ఎట్లు బహుమతి యిస్తూ, లతను, జానీని ఆశీర్వదించి, తాను యిద్దరి యిల్లకు వచ్చి చూస్తూ వుంటాంది.

జాలై ఎదోతేదీ డాక్టరు "వారం ఎదిరోజులలోనే మీ యిద్దరినీకూడా పంపిస్తాం" అన్నాడు

కాని అలా జరగలేదు.

లతను ముందుగా "డిశ్చార్జ్" చేశారు జానీ మరి ఎదిరోజు లంతాలాన్నారు. వెళ్ళలేక వళ్ళలేక వెనుకా, "త్వరలోనే మనం కలుసుకొందాం" అంది.

జానీని దిశ్చార్జిచేసే రోజున లతవచ్చి, పట్టుపుమలు బహూకరిస్తూ-ఇవి దరించు" అంది.

డాక్టరు, అది చూసి నర్సుతో "దయ-కాదు జ్యాం. మానవుల్ని పశుత్వంనుంచి అమరత్వానికి గొనపోయేది అహింసా అనియూ యూరోపియనులు చేసిన తప్పిదాలకు "పరిహారం"గా భావించవలసిన దేమైనా వుంటే. వారి నాగరికత ప్రభావం కొంతవరకుఅయినా కారణమైన ఈ సద్భావమేయేమో!" అన్నాడు.

"ఈ అమాయకులకు ఎంత దు .." అని నర్సు ఏదో అనబోతూవుంటే నాజ్ఞ చేశారించి "నా చిట్టితల్లుల్లారా! వెళ్ళిరండి-మీకు ఎప్పుడైనా ఏదిక్కైనా వస్తే, ఇక్కడికు వరుగెత్తుకు రండి. ఏమీ భయంలేదు" అన్నాడు డాక్టరు.

లత, జానీని జానీ తలిదండ్రులను తన బోంగాలోనే ఎక్కించుకొని వెళ్ళింది.

• • •

ఆరోజునుంచి లతకు. జానికి మధ్య ఎన లేని స్నేహం. లత జానికి ఇంగీషు బోధించింది. అరిక, కుట్టుని నేర్పింది. లత తండ్రి అన్వర్‌ను పిలిపించి,తన్నిని శ్రీనగర్ ప్యాకరికి బంపించి ఎక్కువ వెల రాబట్టాడు. గొర్రెకు సలలై రూపాయలు వెల యిచ్చే వర్తకులను కుదిర్చాడు.

అన్వర్ లత తండ్రి చేసిన సహాయంవల్ల కొన్నవేల రూపాయలు సంపాదించుకొన్నాడు. తన పూరిల్లును ఎత్తిగొట్టి దక్కని యిటుకిట్టుకొన్నాడు.

ఆరోజు నెల వచ్చింది. ఒకనాటి ఉదయం వీధిలో "ఏ అన్వర్! సలాం ఆలేకుం" అన్న మాటలు వినిపించాయి

అన్వర్ కిటికీలోనుంచి చూశాడు ఇబ్రహీం అ నాటి రాత్రి యిచ్చిన ఎదిరూపాయలనోటు చేత్తో పట్టుకు వెళ్ళాడు.

"గొర్రెల్ని అప్పగించు తీసుకుపోతా" నన్నాడు ఇబ్రహీం.

"గొర్రెలింకా ఎక్కడవున్నాయి. ఆరోజున నువ్విచ్చిన ఎది రూపాయల కాగితం ఇదిగో చూడు. ఎమిటి ఈ రక్తం మరకలు? ఎక్కడా మారేడు. నీ దేరం అప్పుడే రదు చేసి. గొర్రెల్ని మరొకరికి అమ్మేశా!" నన్నాడు అన్వర్.

"ఏమన్నావ్! అరుగో చూశావా? పట్టణమంతా నా ఎకరాల గుంపు. మాట కిన్ని మాటలా అంట "ఏ తం ప్రేబుస్తాడూ." అంటూ చేతిలోని రైఫుల్ పైకెత్తి ప్రేల్చాడు

అన్వర్ శరీరం ఖండ్రలై నేలకూలాడు.

మెహరీ ఏ వీధిలోకి వచ్చి 'అయ్యో' అనే సరికి ఇబ్రహీం మరొక గుండు ప్రేల్చి ఆమె ప్రాణం తీశాడు. ఇంతలో ఒక ఇనుగూటం తీసుకుని. జానీ వెనకాలనుంచే వచ్చి, ఆ ఏరాన్ నెత్తిపై మోదినకికి అతడు మొదలు నరికిన చెట్టులా నేలకూలాడు.

అన్నుడే వారిమధ్యలో నలువైపుల యిస్తరగల బయలుదేరుతున్నాయి.

"లత ఏమైందో" అంటూ జానీ ఆ గూటం అలా చేత్తో పట్టుకునే పరుగెత్తింది.

పట్టణానికి మరోవైపున వున్న లత మేనలో

సమితిపట్ల ఇండియా అచంచల విశ్వాసం

సర్దార్ మాలిక్ పునరుద్ఘాటన

పారిస్, జనవరి 10—ప్రపంచశాంతి స్థాపన మిత్రరాజ్యసమితివలనే సాధ్యపడగలదని ఇండియా యిప్పటికీ విశ్వసిస్తున్నదని మిత్రరాజ్యసమితిలోని ఇండియా ప్రతినిధివర్గ నాయకుడు సరార్ హర్దత్ సింగ్ మాలిక్ నేడు తన్ను కలుసుకొనవచ్చిన కొందరు బ్రిటిష్ విద్యార్థుల ప్రశ్నలకు జవాబిచ్చిన సందర్భంలో పేర్కొన్నాడు.

"మిత్రరాజ్యసమితిలో కొన్ని ముఖ్యలోపాలున్నవి. ఒకటి—అన్నిరాజ్యాలకు సమితిలో సభ్యత్వం లేకపోవడం. సమితి సభ్యత్వానికి చెయ్యబడిన దరఖాస్తులన్నీ ఆమోదింపబడాలనే ఇండియా ఆశిస్తున్నది మరొకటి సమితిలో వరవ్వరం వైరుధ్యంగల రెండుకూటాలు ఏర్పడివుండడం. ఈ రెండు కూటాలమధ్య తాటస్థ్యాన్ని పాటిస్తూ మధ్యవర్తిత్వానికి, రాజీసాధనకు ఇండియా కృషి చేస్తున్నది. శాంతిస్థాపనవరకాలా లున్నంత వరకు ఇండియా తనకృషిని విరమించబోదు" అనికూడా సర్దార్ మాలిక్ అన్నాడు.

నవభారత నిర్మాణానికి దీక్షా ధారణ

భారతప్రజానీకానికి పండిట్ నెహ్రూ ఉద్బోధ

అజ్మీర్, జనవరి 11—"నవభారతం" నిర్మాణంలో సమైక్యతతో తమ పాత్రను నిర్వహించవలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేడు భారత ప్రజలందరికి విజ్ఞప్తిచేశారు.

ఇక్కడి జరిగిన ఒక బహిరంగసభలో ఉద్బోధిస్తూ, ప్రజలయోగక్షేమాలకు దృష్టిలో పెట్టుకొని విశాల దృక్పథంతో వ్యవహరించవలసిందిగా ఆయన ఉద్బోధించాడు

అజ్మీర్‌లో రేపే పోలింగ్ ప్రారంభం కానున్నది. ఈ బహిరంగసభతో ఇక్కడి కాంగ్రెస్ ప్రచారం తుదిస్థాయిని అందుకున్నదని చెప్పవలసివున్నది.

ఈ సభలో ప్రసంగించిన తరువాత కాంగ్రెస్ అధ్యక్షుడు ఢిల్లీకి తిరిగివెళ్లి జయపూర్‌కు వచ్చాడు.

ఇక్కడి సభలో పండిట్ నెహ్రూ ఇలా ఉద్బోధించారు: అభ్యుదయంఖండలో జరుగుతున్న పురోగమనాన్ని ఆడ్డుకలుగు భావించడం ఎవరికైనా తప్పే. యావత్తు ప్రపంచం అద్భుత వేగంతో పురోగమిస్తున్నది. ఇండియాలోనైతం జమీందారీ, జాగీర్దారీ ఎద్దులు ఏయేవంలోను ఇకముందు వుండడానికి వీలులేదు.

కుల మతాభిమానానికి ప్రజలు గానెనగాను ఇండియావంటి సువిశాలదేశం ఏవిధంగానూ అభ్యున్నతిని చెందజాలదు.

దేశంనుంచి దారిద్ర్యాన్ని, నిరుద్యోగాన్ని పారద్రోలడమే ఇండియాప్రభుత్వం, కాంగ్రెస్ నేడు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య. ఇది మా జీవితకాలంలో పరిష్కరించబడుతుందని ఆశించడానికి లేదు అయినా, భవిష్యత్తుకు గట్టి పునాదులు వేయడంకోసం ఇప్పటినుంచీ మనం గట్టి ప్రయత్నం చెయ్యవలసివున్నది.

దేశాన్ని పటిష్ఠం చెయ్యవలసిన అవసరం నేడు ఎంతైనా వున్నది. నేను ఇండియా ఒక సమైక్యరాజ్యంగా వర్ధిల్లవలసివున్నది. ప్రజాస్వామ్యవ్యవస్థలో ప్రతిఒక్కరు ఉండదిలంచాలి. ప్రతిఒక్కరు వుండదిలంచట్లు నాకు ఎట్టి ప్రాతికూల్యం లేదు. అయితే, ఈ ప్రతిఒక్కరు అనేది ఆర్థిక సిద్ధాంతాలు ప్రాతిపదికగా వుండాలి కాని కులమతత్వం ప్రాతిపదికగా వుండరాదు".

నేడు పాత ఢిల్లీలో జరిగిన ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ, ప్రస్తుత ఇండియా అభ్యుదయానికి ప్రధాన ఆటంకం కుల మత తత్వమే నని. అది పూర్తిగా నిర్మూలించబడినప్పుడు ఇండియా భవిష్యత్తు అందుకారబంధురంగా వుండక తప్పదని ఆయన హెచ్చరించారు.

డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ పరాజయం తథ్యం

—కాంగ్రెసు అభ్యర్థికి ఎక్కువ వోట్లు

బొంబాయి, జనవరి 11—

బొంబాయి ఉత్తర పార్లమెంట్ నియోజకవర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థి గెలిచి, ఇండియా ప్రభుత్వం మాజీ న్యాయశాఖా మంత్రి డాక్టర్ అంబేద్కర్ ఓడిపోయే సూచనలు కనుపిస్తున్నవి.

ఇంకా వోట్ల లెక్కింపు పూర్తికాలేదు. కాని, నేటివరకు పూర్తిఅయిన దానినిబట్టి డాక్టర్ అంబేద్కర్‌కంటే కాంగ్రెసు హరిజన అభ్యర్థి శ్రీ యస్. యస్. కాజ్రోల్కర్ ఎక్కువ వోటు వచ్చినట్లు తేలింది దీనినిబట్టి తమ అభ్యర్థి గెలిచినాడే భావించవచ్చునని కాంగ్రెసు వర్గాలవారు అంటున్నారు

నేటి రాత్రికి వోట్లలెక్కింపు పూర్తిఅయ్యే సరికి తేలిన వివరాలు ఇవి:—

యస్. యస్ కజ్రోల్కర్ (కాం-రి) 1 37 897 వోట్లు; మురిగినవి 6,875 డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ (షె ఫె) 1,23 733 వోట్లు; మురిగినవి 2,900 డాక్టర్ వి. వి. గాంధి (కాం-జనరల్) 1,49,081; మురిగినవి 3,320 (ఈయన వోట్ల లెక్కింపు నేడు పూర్తిఅయింది) డాక్టర్ జి. ఎ. దేశముఖ్ (స్వ) 40,814; మురిగినవి 8,320

యస్ ఎ డాంగే (కమ్యూనిస్టు) 91,538; మురిగినవి 38,890.

కె. బి. జోషి (రామరాజ్య పరిషత్) 15 200; మురిగినవి 1,019 (ఈయన వోట్ల లెక్కింపు నేడే పూర్తిఅయింది)

పోలయిన అభ్యర్థి శ్రీ ఆర్. మోహనా స్వతంత్ర అభ్యర్థి యస్. బి. ఎలేకరల వోట్లు; ఇంకా లెక్కింపబడవలసి వున్నవి. ఈ నియోజకవర్గంలో మొత్తం 8,82,000 వోట్లు పోలయినవని అంచనా వేయబడింది.

ఇంకా లెక్కింపు జరగవలసివున్న ఇదరు అభ్యర్థులు జనరల్ సీటు అభ్యర్థులే కనుక రిజర్వ్డ్ స్థానానికి వోట్ లెక్కింపు పూర్తి అయినట్టు, కాంగ్రెసు హరిజన అభ్యర్థి గెలిచినట్టు కాంగ్రెసు వర్గాలవారు అంటున్నారు

బొంబాయి కాంగ్రెసుకు మరి మూడు స్థానాలు

బొంబాయి, జనవరి 11—బొంబాయి అసెంబ్లీలో కాంగ్రెసు పార్టీకి మరి మూడు స్థానాలు లభించినవి. దీనితో పార్టీల బలాబలాలు ఇవి:—కాంగ్రెసు 33, సోషలిస్టులు 3, పెజెంట్స్, వర్కర్స్ పార్టీ 2, షెడ్యూల్డ్ కాస్ట్స్ ఫెడరేషన్ 1, స్వతంత్రులు 1.

కాంగ్రెసుకు మరికొన్ని స్థానాలు

బొంబాయి, జనవరి 12—కైరాణాజిల్లాలోని యూకాడ్ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థిని నామాలాల్‌చంద్ దుంగాజీ గెలిచినట్లుగా ప్రకటించబడింది.

బీహార్ ఎన్నికలు

కాంగ్రెసు పార్టీకి తొలిపరాజయం

ధనాబాద్, జనవరి 11—ఝీరా అసెంబ్లీ పోటీ జరిగిన నాలాలో రాలిస్థానం కాంగ్రెసు వారికి దక్కింది.

ధనాబాద్ నియోజకవర్గం ఎన్నికలు నేడు ప్రకటించబడినవి ఇందులో కాంగ్రెసు అభ్యర్థి పురుషోత్తమ గొలమ్ ఎన్నుకొనబడినాడు. ఆయన ప్రజాసోషలిస్టు అసెంబ్లీ అభ్యర్థి. ఆయనకు మొత్తం పడినవి వోటులు 6,875; మురిగినవి 2,900 డాక్టర్ బి. బి. గాంధి (కాం-జనరల్) 1,49,081; మురిగినవి 3,320 (ఈయన వోట లెక్కింపు నేడు పూర్తి అయినది) డాక్టర్ జి. ఎ. దేశముఖ్ (స్వ) 40,814; మురిగినవి 8,320

యస్ ఎ డాంగే (కమ్యూనిస్టు) 91,538; మురిగినవి 38,890.

కె. బి. జోషి (రామరాజ్య పరిషత్) 15 200; మురిగినవి 1,019 (ఈయన వోట్ల లెక్కింపు నేడే పూర్తిఅయింది)

పోలయిన అభ్యర్థి శ్రీ ఆర్. మోహనా స్వతంత్ర అభ్యర్థి యస్. బి. ఎలేకరల వోట్లు; ఇంకా లెక్కింపబడవలసి వున్నవి. ఈ నియోజకవర్గంలో మొత్తం 8,82,000 వోట్లు పోలయినవని అంచనా వేయబడింది.

ఇంకా లెక్కింపు జరగవలసివున్న ఇదరు అభ్యర్థులు జనరల్ సీటు అభ్యర్థులే కనుక రిజర్వ్డ్ స్థానానికి వోట్ లెక్కింపు పూర్తి అయినట్టు, కాంగ్రెసు హరిజన అభ్యర్థి గెలిచినట్టు కాంగ్రెసు వర్గాలవారు అంటున్నారు

బొంబాయి కాంగ్రెసుకు మరి మూడు స్థానాలు

బొంబాయి, జనవరి 11—బొంబాయి అసెంబ్లీలో కాంగ్రెసు పార్టీకి మరి మూడు స్థానాలు లభించినవి. దీనితో పార్టీల బలాబలాలు ఇవి:—కాంగ్రెసు 33, సోషలిస్టులు 3, పెజెంట్స్, వర్కర్స్ పార్టీ 2, షెడ్యూల్డ్ కాస్ట్స్ ఫెడరేషన్ 1, స్వతంత్రులు 1.

పాకిస్తాన్ గవర్నర్ జనరల్ గులాం మహమ్మద్

చిట్టగాంగ్‌కు ఆగమనం

చిట్టగాంగ్, జనవరి 10 — పాకిస్తాన్ గవర్నర్ జనరల్ మిస్టర్ గులాం మహమ్మద్ నేడు ఢిక్కానుంచి ఇక్కడకు వచ్చినప్పుడు ఆయనకు బ్రహ్మాండమైన స్వాగతం ఇవ్వబడింది. తిరుగు ప్రయాణంలో గవర్నర్ మౌలిక్ ఫిరోజ్‌ఖాన్‌నూన్ హాజరవ్వాలని నేను ఓడకెళ్ళాను ఆయనతో ఆర్థికాభివృద్ధి తలపెట్టబడిన ప్రణాళికలను గురించి చర్చించారు.

లియాకత్ అలీ ఖాన్ హత్య కేసు దర్యాప్తు

లాహోర్, జనవరి 10—లియాకత్ అలీ ఖాన్ హత్యకేసు దర్యాప్తు కమీషన్‌ఎని బాల వరకు పూర్తి అయింది. ఇంతవరకు ఎక్షణం తీసుకోడం అంతా ముగిసినట్లే.

కమీషన్ దర్యాప్తు గత నవంబర్ రెండవ వారంలో ప్రారంభమైంది. ఈ కమిషన్ రావల్పిండి,లాహోర్ లలో దాదాపు 23 సమావేశాలు జరిగినవి. మొత్తం 70 మంది సాక్షుల వాంగ్మూలాలు రికార్డు చేసింది.







పరిణతి

'సాధు కుట్టుదారమునకు'

సాధు కుట్టుదారములతో తయారైన ఎగిరియున్న "ఓగ్ ఆఫ్ ఫ్రాం" లో ఉపయోగించినచో, యీ దారము మీద గిట్టి తియ్యని గూర్చి మీకు తెలియజేయు. అయితే దేశీయ దర్శకులారా తాకుట పనులను యీ దారంతో నమూనాలైనది పెరిలదని తెలిసికొనియున్నారు దర్శిగా ని. మీ 'గా.. తనుని తాగుండా అంటే, సాధు కుట్టు దారమునే వాడండి

కోహినూర్ మిల్సు కంపెని లిమిటెడ్.
ఏజంట్లు:
కిల్లిక్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
బోంబాయి సంపరాదేయు ఏజంట్లు
సహల్‌చంద్ లల్లూచంద్ లిమిటెడ్.

Copyright